

మిగతా 2లో

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు




గురువారం 13 నవంబర్ 2025 | పేజీలు : 10

# భారీగా పెరిగిన కూరగాయల ధరలు..
# సామాన్యుడిపై ధరాఘాతం..!!



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో ప్రతి వారం జరిగే సంత కూరగాయల ధరలు వార వారానికి.పెరుగుతుండడం వల్ల సామాన్య ప్రజలపై భారం పడుతోంది నగరాలలోనే కాకుండా గ్రామాలలో కూడా ఈ విధంగా రేట్లు పెరగడం ఇది నిజంగా ఆందోళన కలిగించే విషయం. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల ప్రకారం,చిన్నంబావి బహిరంగ మార్కెట్లలో కొన్ని ముఖ్యమైన కూరగాయల ధరలు (కిలోకు) ఈ విధంగా కూరగాయల ధరలు:- టమాటాలు: ?30 నుండి 50 వరకు.ఉల్లిగడ్డలు: 30 నుండి 50 వరకు.వంకాయలు: 60 నుండి 100 వరకు, పచ్చిమిర్చి: 50 నుండి 70 వరకు. బీరకాయలు,కాకరకాయలు: 50 నుండి 80 వరకు.క్యారెట్: 60 నుండి 100 వరకు, బీన్స్:70 నుండి 80 వరకు,ఆకుకూరలు: కట్టకు 20 లేదా అంతకంటే ఎక్కువ.ఈ విధంగా పెరగడానికి గల ప్రధాన కారణలు చాలానే ఉన్నాయి.

మిగతా 2లో



# సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్ 13:** నారాయణపేట జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో గల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం ఆమె నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలో గల భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న మౌలిక వసతి సదుపాయాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు చేపట్టాలని, ప్రతిరోజు కొనుగోలు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోని కాంటాను, డంపింగ్ లను చూశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యాలయ కార్యదర్శి,సూపర్ వైజర్, సీ సీ ఐ అధికారులు, మిల్ యజమాని,రైతులు పాల్గొన్నారు.

**నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నిర్దేశించిన లక్ష్యాలను నెలాఖరు నాటికి సాధించాలని, ప్రతి మండలంలో లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్త్రీ నిధి రివ్యూ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో స్వయం సహాయక సంఘాలపై అప్పు నిలువ 74.5 కోట్లు ఉండగా 9 కోట్ల 76 లక్షలు బకాయిలు ఉన్నాయని నవంబర్ నెల చివరి వరకు బకాయి మొత్తం వసూలు చేసి జిల్లా రికవరీనీ 90 శాతానికి పెంచాలని ఏపీఎం, సీసీ లను ఆదేశించారు. లోన్ బీమా,ప్రమాద బీమా క్లైమ్ లను వారం రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, డి ఆర్ డి ఓ మొగులప్ప,స్త్రీ నిధి జోనల్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి,డీ పీ వో సుధాకర్ రెడ్డి, స్త్రీ నిధి జిల్లా రీజినల్ మేనేజర్ తిరుపతయ్య,డిపిఎంలు, ఏ పీ ఎం లు,సీసీలు పాల్గొన్నారు.



మిగతా 2లో

# పాత భవనం గోడ కూలి ఇద్దరు కూలీల మృతి

**- సంఘటనా స్థలంలో కలెక్టర్ పరిశీలన**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద పాత తోట, మొండి గేరీ కూరగాయల మార్కెట్ సమీపంలో గురువారం చోటుచేసుకున్న ప్రమాదం హృదయ విదారకం. పాత భవనాన్ని రిపేర్ చేస్తుండగా ఆకస్మికంగా గోడ కూలిపోవడంతో ఇద్దరు కూలీలు మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

# మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తాం



మహబూబ్ నగర్ నవంబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మహబూబ్ నగర్ నగరంలోని పాత తోట వద్ద ప్రమాదవశాత్తు మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి చేరుకుని, సంఘటన జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే మున్సిపల్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించేందుకు ప్రయత్నాలు చేశారని, దురదృష్టవశాత్తు ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు మరణించడం బాధాకరం అని అన్నారు. ఓనర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. మృతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తో పాటు టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.



## స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి నవంబర్ 13(ప్రజా జ్యోతి):స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ సూచించారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికల్, గుండూర్, వెంకటాపూర్,తర్నికల్, ఎల్లికట్ట, తుర్కలపల్లి, కల్వకుర్తి పట్టణ బాలికల ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారంతో క్లాస్మేట్ క్లబ్ సభ్యులు సమకూర్చిన లైబ్రరీ పుస్తకాలను మండల విద్యాధికారి శంకర్ నాయక్ విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు అందజేసిన క్లాస్మెట్ క్లబ్ సభ్యులతో పాటు దాతలు చిదిరే ప్రసన్న, రమేష్,లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్,కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రాజేందర్, సభ్యులతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగార్జున, వెంకటయ్య, వహీద్, శ్రీను,అజయ్,రవి,శంకర్, సుదర్శన్, నారాయణ రావు, రహీం,కాళ్ళ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

కల్వకుర్తి నవంబర్ 13( ప్రజా జ్యోతి): రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, డైరెక్టర్లు పాలెపు కొండలు, భీమ్లానాయక్,రమాకాంత్ రెడ్డి,వెంకటాపూర్,ఎల్లికట్ట మాజీ సర్పంచులు రాజవర్ధన్ రెడ్డి,రాకేష్ శర్మ,నాయకులు విజయభాస్కర్,శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.


## పాత భవనం గోడ కూలి ఇద్దరు కూలీల మృతి

మహబూబ్‌నగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి): బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలను సమర్థంగా పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.పోలీసులు, నగర పాలక సంస్థ సిబ్బంది, అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టి శిథిలాల నుండి మృతదేహాలను వెలికితీశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్.పి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితర అధికారులు సంఘటనా స్థలంలో ఉన్నారు.

# శృతి మించిపోయిన ఎక్సైజ్ ఎస్ఐ తీరు... ??

## అమాయక యాదవ రైతులపై కల్తీ కల్లు కేసులు.??

### యాదవ రైతుపై కేసుతో బయటికొచ్చిన ఎక్సైజ్ అధికారుల దురాగతం!??





భూత్పూర్, నవంబర్ 13, ప్రజా జ్యోతి అవినీతికి పాల్పడి కల్తీ కల్లు అమ్ముతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా, అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని భూత్పూర్ మండల ఎక్సైజ్ ఎస్సై అధికారిని శృతి పనితీరు పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా. .... భూత్పూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మారేపల్లి లక్ష్మయ్య గౌడ్ అనే వ్యక్తి సంవత్సరాలుగా తాటిపర్తి గ్రామ సమీపంలో సర్వే నంబర్ 157లో కొనుగోలు చేసిన భూమిలో మామిడి తోట పేరుతో కల్తీ కల్లు దుకాణాన్ని లైసెన్స్ లేకుండా నడుపుతున్నాడు. స్థానికుల వాదన ప్రకారం, తోటలో కల్తీ కల్లు అమ్మకాలు జరుగుతున్న విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినప్పటికీ, ఇప్పటివరకు వారు కనీస చర్య తీసుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ వ్యవహారంపై తాటిపర్తి గ్రామానికి చెందిన కొందరు యువకులు ఈ నెల 3న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి "ప్రజావాణి" కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీంతో బహిరంగంగా బయటపడే పరిస్థితి రాగానే, ఎక్సైజ్ అధికారులు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కుట్ర పన్నారు. తోటలో కల్తీ కల్లు వ్యాపారం నడుపుతున్న అసలు నేరస్థుడు లక్ష్మయ్య గౌడ్‌ను రక్షించేందుకు, సంబంధం లేని తాటిపర్తి గ్రామానికి చెందిన ఓ యాదవ రైతుపై 158/2025 కింద ఈనెల 4వ తేదీన కేసు నమోదు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసినట్లు విషయాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, స్థానికులు ఈ కుట్రను వెంటనే బహిర్గతం చేయడంతో అధికారులు మరింత ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. "లక్ష్మయ్య గౌడ్ అక్రమంగా కల్తీ కల్లు విక్రయాలు కొనసాగిస్తుండగా, అతన్ని కాపాడేందుకు ఎక్సైజ్ అధికారులు నిర్దోషి రైతును బలి చేసారు" అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆగ్రహం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, తాటిపర్తి తోటలో లైసెన్స్ లేకుండా కొనసాగుతున్న కల్తీ కల్లు విక్రయాలపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఎక్సైజ్ అధికారిని ఎస్సై శృతి అవినీతి, అధికార దుర్వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సదరు విషయాలపై స్థానికులు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు %-% "లైసెన్స్ ఉన్న దుకాణాలను మూసివేసి, లైసెన్స్ లేని తోటలో కల్తీ కల్లు అమ్మకాలు కొనసాగించడం వెనుక ఎవరి ఆశీర్వాదం ఉంది?" అని. ఈ ఘటనతో ఎక్సైజ్ శాఖ వ్యవస్థలో నెలకొన్న అవినీతి, వర్గపోషణ ధోరణి మళ్లీ బహిర్గతమైంది. మొత్తానికి, అమాయక రైతుపై కేసు నమోదు చేసిన ఈ తతంగం ఎక్సైజ్ అధికారుల మెడకు ఉచ్చు బిగుసుకోనున్నదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని, తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న అక్రమ కల్తీ కల్లు వ్యాపారాలపై సమగ్ర దర్యాప్తు కు ఆదేశించి, నిజమైన నిందితులను చట్టం ముందుకు తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సామాన్యుడిపై ధరాఘాతం..!!

చిన్నంబావి మండలం నవంబర్ 13: ట(ప్రజాజ్యోతి) రిపోర్టర్ అందులో ముఖ్యంగా ఇటీవల కురిసిన భారీవర్షాలు (తుఫానులు) లేదా కొన్ని ప్రాంతాలలో ఉన్న వర్షాభావ పరిస్థితులు కారణంగా పంట దిగుబడి బాగా తగ్గడం.మార్కెట్‌కు కూరగాయల సరకు తక్కువగా వస్తుండడం వల్ల డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం. అలాగే కార్తీకమాసం ఇతర పండగల కారణంగా శాకాహారం వినియోగం పెరగడంతో డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతున్నాయి.ఏదేమైనా ఈ కూరగాయల ధరల వల్ల సామాన్య ప్రజలకు కూరగాయలు కొనాలి అంటే అందని ద్రాక్ష కోసం ఆరాటపడుతున్నట్లు ఉంది.అయితే సాధారణంగా,కొత్త పంటలు మార్కెట్‌కు వచ్చిన తర్వాత లేదా వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత ధరలు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని వ్యాపారస్తులు చెబుతున్నారు.




## తాటిపర్తిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



భూత్పూర్, నవంబర్ 13, ప్రజా జ్యోతి :భూత్పూర్ మండలం లోని తాటిపర్తి గ్రామ రైతులకు శుభవార్త. గ్రామంలోని రైతు వేదిక వద్ద గురువారం ఐకెపి ఆధ్వర్యంలో కొత్త వరి కొనుగోలు కేంద్రాన్ని డిపిఎం రామమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ వరి కొనుగోళ్లలో పారదర్శకతను తీసుకొచ్చిందని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు మద్దతు ధర రూ. 2,389గా నిర్ణయించగా, అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వడం రైతులకు పెద్ద ఊరట కలిగిస్తుందన్నారు. దొడ్డ రకం వడ్లకు క్వింటాల్‌కు రూ. 2,369 ధర ఉండబోతుందని వివరించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కేంద్రం వద్ద తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రం ద్వారా ఎటువంటి మధ్యవర్తులు లేకుండా రైతుల ఖాతాల్లోనే నేరుగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లక్ష్మయ్య, వివో ఏ సల్మా కౌసర్, సల్మా, ఐకెపి ప్రతినిధులు, గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# 30 మంది విద్యార్థులను గొడ్డును బాదినట్టు బాదిన ఉపాధ్యాయుడు





కల్వకుర్తి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) : తరగతి గదిలోని 30 మంది విద్యార్థులను ఉపాధ్యాయ డు విచక్షణరహితంగా గొడ్డును బాధినట్టు బాదిన ఘటన కల్వకుర్తి పట్టణంలోని మినిస్టేడియంలో ఉన్న మహాత్మగాంధీ జ్యోతి బాపులే గురుకుల విద్యాలయం (బాలుర) పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో మహాత్మ జ్యోతి బాపులే గురుకుల విద్యాలయంలో ఈనెల 11న 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో బయాలజీ పరీక్ష నిర్వహించారు. ఇన్విజిలేటర్ గా గెస్ట్ టీచర్ అయిన వెంకటేశ్వర్లు ను పంపారు. అదే సందర్భంలో ఈ ఇన్విజిలేటర్ పిల్లలపై జోక్ వేయగా ఆ తరగతి విద్యార్థులు పడి పడి నవ్వారు. అదే క్రమంలో విద్యార్థులు గుసగుస లాడుతూ పగలపడి నవ్వడంతో ఆవేశంతో రెచ్చిపోయిన గెస్ట్ టీచర్ 30 మందికి పైగా విద్యార్థులను బెత్తంతో, చేతితో విపరీతంగా, క్రూరంగా వీపులపై, కాళ్ళపై వాతలు వచ్చేలా కొట్టాడు. ఈ విషయమై విద్యార్థులు వారి క్లాస్ టీచర్ తో వెళ్లి ప్రిన్సిపల్ ఉష రాణికి కంప్లైట్ చేశారు. మరుసటి రోజు విచారణ చేసిన ప్రిన్సిపల్ దీనిపై స్పందించి ఆర్సివో కు ఫోన్ ద్వారా సమాచారం అందించింది. గెస్ట్ టీచర్ ను విధుల నుంచి తొలగించింది. ఈ విషయమై గురువారం విద్యార్థి సంఘాలు, పలు సంఘాల నాయకులు వెళ్లి పాఠశాల వద్ద నానా రభస చేశారు. ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మా పిల్లలను క్రూరంగా బాదిన టీచర్ పై విధుల నుంచి తొలగించడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రిన్సిపల్ ను కోరారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఆ టీచర్ పై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## అంబులెన్స్ లో సురక్షిత ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం



అచ్చంపేట నవంబర్ 13 (ప్రజా జ్యోతి ) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం కోమటికుంట గ్రామానికి చెందిన రేణుక కి పురిటి నొప్పులు రావడంతో గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అంబులెన్స్ వారు కేసు తీసుకొని వెళు తున్న మార్గంలో మూడవ కాన్పు కావడంతో పురిటి నొప్పులు అధికం కావడంతో కొల్లాపూర్ ఎక్స్ రోడ్డు గేట్ సమీపంలో సాధారణ కాన్పు చేసి వారిని నాగర్ కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్లో అడ్మిట్ చేశామని టెక్నీషియన్ పేర్కొన్నారు. తల్లి పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగిందన్నారు. కాగా సాధారణ కానుపు చేసినందుకు గాను వారి తల్లిదండ్రుల అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తపరిచారన్నారు. అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ వెంకటేష్ పైలట్ కిరణ్ అచ్చంపేట అంబులెన్స్ సిబ్బందికి పీఎం శ్రీకాంత్ ఈఎంఈ శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు

# విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే కఠినమైన చర్యలు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం.. డాక్టర్ వంశీకృష్ణ



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని శు క్రవారం రోజు డిడిఓ డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ రాజశేఖర్ ఎంఓ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ మెరుగుదల మరియు సంస్థాగత ప్రసవాలను హాస్పిటల్లో జరిగే ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా ఆశా కార్యకర్తలు,ఆసుపత్రి సిబ్బంది,ఆయుష్ గ్రామ క్లినిక్ వైద్యులు మరియు ఏరియా సూపర్వైజర్లకు వారు క్రింది అంశాలను అవగాహన కల్పించారు. అన్ని రికార్డులు సమయానికి పూర్తి చేయాలి. రుతుపవన వ్యాధుల మరియు చలి కాలం నుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలి. అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి, రోగులను ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించి, నాణ్యమైన చికిత్స అందించాలన్నారు. తమ విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని కూడా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు కరుణశ్రీ, భాగ్యశ్రీ,మరియు కవిత,కేశవులు హెచ్ఈ, కలమ్మ, విజయకుమారి హెచ్ఎస్, జహంగీర్ హెచ్వి ఏఎన్ఎంలు , మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు అక్రమంగా జారీచేసిన పట్టాలను రద్దు చేయాలి

**భూమిలేని పేదలకు భూమి పంచాలి అలా జరగని ఎడల భూమిలో ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు పంచి పెడతాం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్**



కొల్లాపూర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి. కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు శివారులో గల సర్వే నెంబరు 359 360 364 365 సర్వే నెంబర్ గల సీలింగ్ మరియు ప్రభుత్వ భూముల కు అక్రమంగా జారీ చేసిన పట్టాలను రద్దు అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి అలా చేయని యెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి భూమిలేని పేదలకు అట్టి భూములను పంచుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రదర్శనగా వెళ్లి ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన ఇట్టి భూములకు సంబంధించిన వ్యక్తులపైన తగు చర్యలు తీసుకొని అధికారులు ఇచ్చిన పట్టాలను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడు ఒక రెండు ఎకరాల భూమి ఎక్కడైనా సాగు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగమంతా కలిసి కదిలి పేదవాడి పై ప్రతాపాన్ని చూపుతారు కానీ అదే డబ్బు పలుకుబడి కలిగిన వాళ్లు పదుల సంఖ్యలో ఎకరాలను అక్రమంగా పట్టాల్లో చేయించుకొని ఆక్రమించుకుంటుంటే ప్రభుత్వ యంత్రాంగమంతా ఘాటు నిద్రలో నిద్రిస్తుందా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు 1995 వరకు ప్రభుత్వ భూములుగా ఉన్న భూములు ఆ తర్వాత ఎలా ప్రైవేటు వ్యక్తుల భూములుగా మారాయో ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత నాలుగు రోజుల క్రితం ఈ భూములను పరిశీలించడానికి సిపిఐ బృందం వెళ్లినప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని వారు వివరించారు ఎక్కడో హైదరాబాదు నగరంలో కూర్చుని కార్పొరేట్ వ్యవస్థను నడుపుతున్న డబ్బున్న బడా బాబుల చేతుల్లో కీలుబొమ్మలగా మారిన అధికార యంత్రాంగం పిచ్చలవిడిగా అడవిలో చెట్లను ధ్వంసం చేసి అడవినంత నేలమట్టం చేస్తా ఉంటే కండ్లుండి చూడలేని దీనస్థితికి ప్రభుత్వ యంత్రాంగం పడిపోయిందని వారు ఫారెస్ట్ అధికార యంత్రాంగాన్ని ఘాటుగా విమర్శించారు పరిపాలకులు మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలాకత్ లో ఈతతంగమంతా ఇంత పెద్ద స్థాయిలో జరుగుతున్న ఎందుకు ఇట్టి భూముల పైన దృష్టి సాధించడం లేదు. అధికార యంత్రాంగం ఎందుకు ప్రజా ప్రతినిధులు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లడం లేదు ఇవన్నీ కూడా తీవ్రమైనటువంటి అనుమానాన్ని రేకెత్తించే అంశమని వారు వివరించారు మంత్రి గారి మౌనం అర్థాంగికారానికి సంకేతం అని భావించాల్సి వస్తుందని వారు మాట్లాడారు తక్షణమే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఈ పట్టాన్ని రద్దు చేయకపోతే అనేక పోరాటాలకు సిపిఐ పార్టీ పోనుకుంటుందని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇవే కాదు కొల్లాపూర్ ప్రాంతంలో అనేక భూములు జిల్లాలో ఎక్కడ లేని విధంగా అన్యాయక్రాంతమవు తున్నాయని కొంతమంది పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రాబల్యానికి తలగి ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వాళ్లు చేతులెత్తేస్తున్నారని వారు తెలియజేశారు ఈ వేవారం పై ప్రభుత్వ యంత్రాంగం త్వరగా స్పందించి భూముల స్వాధీనం పరచుకోకపోతే ఇట్టి భూములలో ఎర్రజెండాలు పాతి భూమి లేని బదుగు బలహీన పేద ప్రజలకు పంచుతామని బాల్ నరసింహ ఫయాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెబ్బేటి విజయుడు కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు జిల్లా సమితి సభ్యులు జి కురుమయ్య కన్నీరు మల్లయ్య కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సిపిఐ నాయకులు సంగం కృష్ణ ప్రకాష్ కురుమయ్య జి రామకృష్ణ సి శేఖర్ జంగం శివుడు చందు ఇటిక్యాల కురుమయ్య జి.రవి కుర్మయ్య డి పవన్ జే శంకర్ పి తిరుపతయ్య కొండ సురేష్ నిరంజన్ మంగమ్మ బంగారమ్మ నారాయణ సయ్యద్ సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్‌ఓ



గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 13:జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం రోజున జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

## రేవల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించిన డీఈవో



రేవల్లి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి): జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని జడ్పీహెచ్ఎస్ రేవల్లి పాఠశాలను సందర్శించారు. గురువారం రేవెల్లి మండలంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో రేవల్లి మండలం హాజరు విషయంలో, మిగతా ఇతర ఆన్లైన్ విషయంలో జిల్లా ఉత్తమ స్థానంలో ఉన్నదని అన్నారు. అదేవిధంగా త్వరలో అన్ని పాఠశాలలో మధ్యాహ్నం భోజనము సిలిండర్లపై చేయాలని సూచించడం జరిగినది. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పదవ తరగతి విద్యార్థులకు ఉదయము, సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహించి మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత స్థానము రావాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులకు ఇంకా 125 రోజులు పరీక్షలు మొదలవుతాయి కావున మీరందరూ అన్ని సబ్జెక్టులు మంచిగా చదివి 100% రిజల్ట్ కావాలి రావాలని సూచించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఎన్ఓ మహానంది, సీఎమ్ఓ ప్రతాపరెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సా ముండా 15వ జయంతి ఉత్సవాలు

### నల్లమల చెంచు ఆదివాసి తెగల ఐక్యత చలో అచ్చంపేట

కొల్లాపూర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి. పట్టణ కేంద్రం మాదస్వామి టెంపుల్ ఆవరణలో ఆదివాసి తెగల సాంస్కృతిక ఉద్యమకారుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేసి చలో అచ్చంపేటలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లాల నలుమూలల నుంచి ఆదివాసులు ప్రతి చెంచుగూడెం నుంచి శనివారం రోజు ఐక్యత కలసి అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సునీల్ తిరుపతయ్య బల్మూరు. మహేష్ కురుమయ్య లింగాల. కొల్లాపూర్ అధ్యక్షులు హనుమంత్. కార్యదర్శి నిమ్మల నాగన్న. కోశాధికారి మార్పుల వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి బల్మూరి ఎల్లయ్య. మొలచింతలపల్లి మాజీ సర్పంచ్ వెంకటస్వామి పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి....



**కల్వకుర్తి నవంబర్ 13(ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. గత మూడు రోజులుగా కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ మైదానంలో ఫిజికల్ డైరెక్టర్లు కొత్త నవీన్ కుమార్, సంజీవ్, కృష్ణ, భానుప్రకాష్, నిర్వహిస్తున్న కేవిస్ పిఎల్ క్రికెట్ టోర్నీకు గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి విచ్చేసి వివిధ పాఠశాల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో ఆసక్తి కనబరచాలని పేర్కొన్నారు. క్రీడలతో ప్రతి విద్యార్థికి స్నేహ సంబంధాలు మెరుగుపడడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడాకారులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి, వెల్దండ మాజీ సర్పంచులు బృంగి ఆనంద్ కుమార్, భూపతిరెడ్డి, ఎస్సీ,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, డైరెక్టర్లు పాలెపు కొండలు, రమాకాంత్ రెడ్డి, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి అధ్యక్షుడు మేకల రాజేందర్, నాయకులు విజయభాస్కర్, శంకర్ నాయక్, అలీ, దున్న భాస్కర్, శ్రీశైలం, పడకంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్‌లో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### చైతన్య భూమిక మల్టీపర్పస్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై ర్యాలీ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్ 13:**నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో చైతన్య భూమిక మల్టీపర్పస్ సెంటర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ తీస్తూ విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేశారు. ఉపాధ్యాయ బృందం చైతన్య భూమిక సమస్త టీం అధ్యక్షురాలు కేసిబాయి, చిన్నయ్య, లాలు, కృష్ణయ్య, భీమ్రాజ్, గోవిందమ్మ, ఆశ వర్కర్స్ తదితర పెద్దలు పాల్గొని డ్రస్సుపై క్లుప్తంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్న టువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. నరేష్ చిన్నయ్య మాట్లాడుతూ గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడడని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు బారిన పడతారని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చైతన్య భూమిక సమస్త టీం అధ్యక్షురాలు కేసిబాయి, చిన్నయ్య, లాలు, కృష్ణయ్య, భీమ్రాజ్, గోవిందమ్మ, ఆశ వర్కర్స్, విద్యార్థులు తదితర పెద్దలు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి అమానుష చర్య...

### న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలి...

### కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి...



కల్వకుర్తి నవంబర్ 13( ప్రజా జ్యోతి):నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాది అనిల్ కుమార్ పై దాడికి పాల్పడడం అమానుష, పిరికిపంద చర్య అని కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. న్యాయవాది అనిల్ కుమార్ పై దాడికి నిరసనగా గురువారం కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో బహిరంగంగా న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గ చర్యని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేసి రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. న్యాయస్థానం సాక్షిగా న్యాయవాది అనిల్ కుమార్ పై దాడికి పాల్పడ్డ వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మణ్ రాజ్, రాంగోపాల్, మల్లేష్, నాగరాజు, ఎగిరిశెట్టి మల్లేష్, శ్రీను, ప్రశాంత్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలను పరిశీలించిన మండల విద్యాధికారి

కొల్లాపూర్ నవంబర్ 13 ప్రజాజ్యోతి.పెంట్లవెల్లిమండలం జటప్రోలుగ్రామంఎం.పి.పి.పాఠశాలలను ఆకస్మికంగా మండల విద్యాధికా విజిట్ అక్కడి విద్యార్థుల పెర్ఫార్మెన్స్ పరిశీలించనైనది విద్యార్థుల తడబాటును గ్రహించి మీరు ధైర్యంగా చెప్పాలని చక్కగా చదువుకోవాలని పరిశుభ్రంగా వుండాలని విద్యార్థులకు చెప్పారు. ఉపాధ్యాయుల గురించి విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలని, విద్యార్థులను పట్టించుకోకుండా ఎప్పుడు ఫోన్లతో మాట్లాడుతు ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు అనంతరం కొండూరు పాఠశాలలో అక్కడి విద్యార్థుల పెర్ఫార్మెన్స్ . 5, 4, తరగతుల విద్యార్థుల ను పాఠంచదివించి, అందులోని అర్ధన్ని అడగడం విద్యార్థులు చురుకుగా సమాధానములు చెప్పారు. విద్యార్థులకు వేడివేడి నాణ్యమైన భోజనం అందించాలి అనంతరం కొండూరు పాఠశాల తెలంగాణా స్టేట్ పది బెస్ట్ స్కూల్ లో ఈ పాఠశాల ఎన్నికకావడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుని నాగరాజుని గౌరవ మండలావిద్యాధికారి శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి పెంట్లవెల్లి నోడల్ ఆఫీసర్ కురుమయ్య, జెట్ పోల్ కంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు చందు మరియు ఆ పాఠశాల ఉపాధ్యాయులందరు హాజరైనారు.

## యన్మంగండ్ల శివారులో గుర్తు తెలియని వ్యక్తి హత్య - శవాన్ని కాల్చివేత!

### నవాబ్‌పేట్ పోలీసుల దర్యాప్తు ముమ్మరం



మహబూబ్‌నగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి): జిల్లాలోని నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యన్మంగండ్ల గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి శవాన్ని కాల్చివేసిన ఘటన కలకలం రేపింది.సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి అని పోలీసులు గుర్తించారు. శవం పూర్తిగా కాలిపోయిన పరిస్థితిలో లభ్యమైంది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, ఆ వ్యక్తి కుడి చేతి మణికట్టు వద్ద కషాయం రంగు దారం కట్టబడి ఉన్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. పోలీసులు ప్రజలను ఉద్దేశించి, "గుర్తు తెలియని ఈ వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం ఉన్నా లేదా ఇటీవలి కాలంలో ఎవరైనా మిస్సింగ్ అయినట్లయితే వెంటనే మాకు తెలియజేయండి" అని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇవ్వవలసిన కాంటాక్ట్ నంబర్లు: మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ 8712659313, నవాబ్‌పేట్ ఎస్ఐ విక్రమ్ 8712659340. జిల్లా పోలీసులు ప్రజల సహకారంతో ఈ కేసును త్వరగా ఛేదించాలనే కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు.

# నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్13: నారాయణపేట జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాండ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. మాగనూర్ మండలం గజరాన్ దొడ్డి గ్రామానికి చెందిన రైతు పట్టా భూమిలో దాదాపు 7743 క్యూబిక్ మీటర్ల ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా గురువారం నాటి సమావేశంలో ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి గోవింద రాజు మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్నీ సరిగ్గా ఉన్నాయని, దరఖాస్తుదారుని పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అయితే టీజీఎండీసీ ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని, ఎన్ని రోజుల సమయం పడుతుందని అధికారులతో చర్చించారు. ఇసుక తీసుకొని తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆ ఇసుకను జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకు వినియోగించాలని ఆమె తెలిపారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకవేళ రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తున్నారని ఒక్క ఫోన్ తనకు వచ్చినా.. ఇచ్చిన అనుమతులన్ని రద్దు చేస్తానని, ఇక ముందు ఎలాంటి అనుమతులు ఇవ్వనని కలెక్టర్ తేల్చి చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మైనింగ్ రాయల్టీ అధికారి ప్రతాప్ రెడ్డి, డీ.టీ లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో కొడంగల్ నియోజక వర్గంలోని కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూరు మండలాల్లో పీ ఆర్, అర్ అండ్ బి, పాఠశాలలు, కళాశాలలు, బీటీ రోడ్లు, వసతి గృహాల నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, అలాగే జిల్లా కేంద్రంలోని అప్పక్ పల్లి జిల్లా ఆసుపత్రి పక్కన నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి,ఎం.సి. హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్) భవన నిర్మాణానికి ఎంత ఇసుక అవసరం అనే విషయమై కలెక్టర్, అదనపు కలెక్టర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను తీసుకున్నారు.

# ధాన్యం కొనుగోల్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## రెవిన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ నవంబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించినట్లయితే చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. ఖరీఫ్ 2025–26 వరి ధాన్యం కొనుగోళ్లపై గురువారం కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి డి.ఆర్.డి. ఏ ఏ.పి. ఎం లు, సి.సి.లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో మొత్తం 190 పిపిసిల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పిపిసిల ప్రధాన ఉద్దేశ్యం రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం కనిపిస్తే, సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌లు, మానిటరింగ్ అధికారులు పై తీవ్ర చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు తీసుకురాగానే, వారి వివరాలు వెంటనే ఓ.పి.ఎం.ఎస్ వ్యవస్థలో నమోదు చేయాలని సమాచారం ముఖ్యమంత్రి డ్యాష్‌బోర్డ్‌లో ప్రత్యక్షంగా కనిపిస్తుందని తెలిపారు.తేమ శాతం 17% లోపు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు మరియు పంపించాలని, అలాగే దానికి సంబంధించిన కొనుగోలు పత్రాన్ని సంబంధిత రైతుకు ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు స్వయంగా మిల్లులకు వెళ్లరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఆ రోజున కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను అదే రోజున ఓ.పి.లో నమోదు చేసి, బిల్లులను పౌర సరఫరాల సంస్థ డి. ఎం కార్యాలయానికి పంపితే, రైతుల కు మద్దతు ధర చెల్లింపులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌లు అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ లు ఎవరైనా మోసం లేదా అవకతవకలకు పాల్పడితే, వారిని సస్పెండ్ చేయడమే కాకుండా ఆ కేంద్రాలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని ఆయన స్పష్టం చేశారు.బుధవారం నుండి జిల్లాలో ఇప్పటివరకు 347.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా కేంద్రాలలో వచ్చే 2-3 రోజుల్లో కొనుగోళ్ళు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోలు సమయంలో తలెత్తే అవరోధాలు, ఇబ్బందులను అధిగమిస్తూ, ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సంబంధిత ఇతర సమస్యలు ఉంటే పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని సూచించారు.సమావేశం లో డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాటి మనిషికి సాయం మానవత్వంచాటిన దాసరిసాయి



**కొల్లాపూర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ పట్టణంలో మహేష్ హోటల్ దగ్గర సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి అతని బట్టలు చినిగి ఆకలికి తో ఉన్నాడు అతనికి భోజనం పెట్టి బట్టలు పాదరక్షకులు సహాయం అందించినదాసరి సాయి కుమార్ యాదవ్ ఎవరైనా ఈ అబ్బాయిని గుర్తుపడితే కొల్లాపూర్ బస్టాండ్ దగ్గర ఉంటాడు మీరు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ 91602 65241.

## ఒట్టి మాకులకుంట ప్రాంతం సమీపంలో చెక్ పోస్ట్



**కొల్లాపూర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి.** నల్లమల్ల అడవులను చెంచు గిరిజనులు ఆక్రమిస్తు న్నారని అచ్చంపేట డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ గురువారం రోజు కొల్లాపూర్ పట్టణ కేంద్రం ఫారెస్ట్ ఆఫీసర్ ఆవరణలో ప్రెస్ మీట్ సమావేశంలో సెక్షన్ ఆఫీసర్ ముజీబ్ గోరి తో కలిసి మాట్లాడారు. ఒట్టి మాకుల కుంట ప్రాంతంలో కొందరు అడివిలో వేల చెట్లను నరికి కొందరు వ్యక్తులు చదును చేస్తుంటే ఇట్టి విషయాన్ని స్థానిక రేంజర్ ఆఫీసర్లు అక్కడికి వెళ్ళగా వారిపై దాడి యత్నాలు గత రెండు రోజుల కిందట జరిగిన విషయం. ఈరోజు గురువారం అచ్చంపేట డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ నార్లాపూర్ ముక్కుడిగుండం గేన్యా నాయక్ తాండ జిల్దర్ తిప్ప వట్టిమాకులకుంట ప్రాంతాలలో విపరీతంగా అడవిని వ్యక్తుల చేతులలో నాశనం మరల తిరిగి అడివిలో ఫారెస్ట్ ఆఫీసర్లు 2000మొక్కలను బుధవారం గురువారం రెండు రోజుల్లో నాటారు. అడవి మార్గం మధ్యలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఇప్పటినుంచి అడవిని కాపాడుకుంటూ రాబోయే తరానికి నీడగా నిలిచే చెట్లను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోండి

**మహబూబ్ నగర్ నవంబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 9వ, 10వ తరగతి బి.సి విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఈ- పాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకవాలని వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి ఇందిరా కోరారు. సంవత్సరం ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- లకు మించి ఉండరాదు. పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లకు మించి ఉండరాదు. మీ సేవ ద్వారా తహశీల్దార్ చే పొందిన ఆదాయ సర్టిఫికేట్, ఆధార్ కార్డ్ జతపరచవలెను. విద్యార్థి బి.సి. కులానికి చెందిన వారై ఉండవలెను, మీ సేవ ద్వారా తహసిల్దార్ చే కుల ధ్రువీకరణపత్రము పొంది జతపరచవలెను. విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్ తల్లి, తండ్రి జాయింట్ అకౌంట్ తో తెరిచి జిరాక్స్ కాపీని జతపరచవలెను. 70% అట్టెండెన్స్ ఉండవలెను. 2025-26 సంవత్సరముకు గాను ప్రభుత్వ , ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుచున్న 9వ , 10 వ తరగతి బి.సి , ఈ.బి.సి విద్యార్థులకు ఉపకార వేతనములు రూ. 4000/- ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ అందించనున్నట్లు ఆర్. ఇందిర తెలిపారు. ఆన్ లైన్ లో పూర్తి చేసిన దరఖాస్తుల వివరములను ప్రింట్ తీసి దరఖాస్తులకు పైన పేర్కొనబడిన సెర్టిఫికెట్స్ కాపీలను జతపరచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

# బీసీలు ఎంతో - రిజర్వేషన్లు అంత.!

### పాలమూరులో ధర్మపోరాట దీక్ష లో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



మహబూబ్‌నగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి): బీసీలు రాష్ట్రంలో ఎంతమంది ఉంటే, అదే శాతంలో రిజర్వేషన్లు ఇవ్వాలని మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు గురువారం మహబూబ్‌నగర్ పట్టణంలోని టీటీడీ కళ్యాణమండపం ముందు ధర్మపోరాట దీక్ష శిబిరం బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ “బీసీ ఉద్యమాన్ని ప్రజా స్థాయిలో విస్తరించాలి. మేధావులు, విద్యార్థులు కలసి ‘మేమెంతో – మాకు అంత’ అనే నినాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాలి,” అని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. అదే సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ బీసీ సమాజం డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీసీ జేఏసీ పోరాటం మరింత ఉధృతమవుతుందని, ధర్నాలు, రాస్తారోకోలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం ‘బీసీ ఐక్యతా నినాదాలతో’ మారుమోగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, టీపీసీసీ కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, చంద్రకుమార్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రఘు, నందు, నానీ, అఖిల్ రాజ్, గోటూరు రాజు, రామ్ నరేష్ తదితర బీసీ జేఏసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థి నాయకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఆర్బిఐ వర్క్ షాప్



అడ్డాకుల. నవంబర్ 13 (ప్రజా జ్యోతి )రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో, ఎస్ ఐ ఆర్ డి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్క్ షాప్, ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్డాకుల ఎస్. బి. ఐ మేనేజర్ మణిదీప్ పాల్గొని ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఎస్బిఐ చేస్తున్న సేవలను కస్టమర్లకు అందుతున్న ప్రయోజనాలు అనగా సామాజిక ఇన్సూరెన్స్ పథకాలు, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, క్లోజ్ అయిన పాత ఖాతాలను పునరుద్ధరించి ఎవరి డబ్బులు వాళ్లకు ఇవ్వడము గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి సామాజిక భద్రత ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు ఖాతాల రకాలు, పొదుపుల రకాలు బ్యాంకు లోన్ల యొక్క ప్రాముఖ్యత, సుకన్య సమృద్ధి యోజన బ్యాంకు సేవలు సమర్థవంతంగా ఉపయోగించుకోవడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ బ్యాంకు సేవలపై డిపాజిటర్స్, ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ క్రింద శిక్షణ ఇవ్వడానికి శ్రీమతి శశికళ రెడ్డి శివుడు కళాజాత బృందం నారాయణ, పాల్గొని సంపూర్ణ ఆర్థిక, అక్షరాస్యత, అవగాహన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కే కురుమయ్య, అరుణ, వెంకటేష్, నాగిరెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షులు, స్వాతి, సంధ్యారాణి, ఆవుల సుజాత గౌడ్, ఐకెపి పొన్న కల్లు బుక్ కీపర్ కృష్ణ, మహిళా సంఘాల బుక్ కీపర్లు , మహిళలు, యువకులు పాల్గొన్నారు. .

# మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అందించాలి

### ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి... మోడల్ డిగ్రీ కళాశాల సందర్శన...



**కల్వకుర్తి నవంబర్ 13( ప్రజా జ్యోతి):**మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి కల్వకుర్తి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలోని సమస్యలను ప్రిన్సిపాల్ డాక్టర్ శర్వాణితో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు లో ప్రభుత్వ కళాశాలలో విద్యను మరింత మెరుగుపరిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. సమాజ పరిస్థితులకు అనుగుణం గా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందించాలని అధ్యాపకులకు సూచించారు. కల్వకుర్తి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను త్వరతగతిన పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ వెంట కళాశాల అధ్యాపకులు,సిబ్బంది ఉన్నారు.